




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 8


# ఉప్పొంగిన జనాభిమానం

## అట్టహాసంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు

4,5 లో...











## ఉపాధి పనులు వేగవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులలో లేబర్ బడ్జెట్ టార్గెట్ చేరేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ పథకాలలో పురోగతిపై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకంలో కందకం తవ్వకాలు, నీటి వనరులలో పూడికతీత, అమృత సరోవర్ పథకం కింద చెరువుల అభివృద్ధి, పశు పోషకలకు గోకులం షెడ్డుల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ పనుల పురోగతిని ఏ.పి.ఓలు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయటానికి ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున ఈ దిశగా నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యం మేరకు పనులను పూర్తిచేసేలా దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు మిగతా 3లో

# విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు రాష్ట్రం

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు: మంత్రి గొట్టిపాటి





సంతమాగులూరు, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాల విధ్వంస పాలనకు విసిగి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని సజ్జాపురం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కేంద్రం నుండి ఇప్పటికే రాజధానికి పంచాయతీరాజ్ శాఖకు నిధులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకు చెందుతుందన్నారు. ఇటీవల సుమారు 11,500 కోట్ల రూపాయల నిధులను కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో విద్యుత్ శాఖను ప్రక్షాళన చేసి విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వ సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెందిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి విధ్వంసం పాలనలో కొత్త కంపెనీలు రాకపోగా ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని గుర్తు చేశారు. అనంతరం పుట్టావారిపాలెం అడ్డరోడ్డులోని గొట్టిపాటి అతిథి గృహంలో పశు సంవర్ధక శాఖకు సంబంధించిన పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్‌బాబు, టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసురెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నబోయిన గురుయాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ కంచేటి మురళి, అట్లా పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చండీగడ్ పర్యటనలో ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గృహ పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా సోమవారం కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇతర కమిటీ సభ్యులతో కలిసి చండీగడ్ రాష్ట్రంలో పర్యటించారు. రాష్ట్రంలోని రాష్ట్ర హార్టికల్చర్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్, కన్స్ట్రక్షన్, డెమోలిషింగ్ ప్రాసెసింగ్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సెంటర్ ప్రాంతాలను సందర్శించారు.



# రెడ్ క్రాస్ సంస్థ సేవలు ప్రజలకు చేరువ చేయాలి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు ఆపదలో ఉన్న ప్రజలకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్ క్రాస్ చారిత్రక స్థూపాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్లు, విపత్తులు సంభవించి నప్పుడు సహాయ కార్యక్రమాలు అందించడానికి రెడ్ క్రాస్ బృందం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేసి రోజు ప్రజలను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రెడ్ క్రాస్ భవనం క్రింద జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ సలీమా, రెడ్ క్రాస్ చైర్మన్ బట్టు,కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా బాపట్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు: కజోడ్ మాల్ మీనా



బాపట్ల, మేజర్‌న్యూస్ : అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా 1275 స్టేషన్లు అభివృద్ధికి సంబంధిత పనులు జరుగుతున్నాయని వాటిలో బాపట్ల ఉందని అన్నారు బాపట్ల స్టేషన్ సూపరింటెండెంట్ కాజోడ్ మాల్ మీనా. జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణానికి రైలు ప్రయాణ సౌకర్యార్థం మరికొన్ని సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ల ఎంపీ చొరవతో త్వరలో నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. అమృత పథకం కింద బాపట్ల రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యం లిఫ్ట్ ఏర్పాటు చేశామని అందులో ఒక లిఫ్టు అందుబాటులో ఉందని మరొకటి కాంట్రాక్టర్ కాలం చెల్లించటంతో జాప్యం జరిగిందని అది కూడా త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.స్టేషన్కు పడమర దిక్కు మరో లిఫ్ట్ కు ప్రతిపాదనలు పంపామని త్వరలో అది కూడా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధునాతన మలమూత్ర విసర్జన మరుగుదొడ్లు రెండు నెలల్లో పూర్తవుతాయని అన్నారు. రైల్వే స్టేషన్ ద్వారం సరిహద్దు గోడలకు ఉన్న గ్రిల్స్ ను తొలగించి ఆధునీకరణ చేస్తున్నామని తెలిపారు. బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మరింత చొరవచూపితే పనులన్నీ వేగవంతంగా పూర్తి అవుతాయని అన్నారు. సూపర్ ఫాస్ట్ ట్రైన్ల నిలుపుదలకు మరొకసారి ప్రతిపాదనను ఎంపీ డివిజనల్ స్థాయిలో సంప్రదింపులు చేయాలని కోరారు. దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపు సౌకర్యం కల్పించామని తెలియజేశారు.

## అబ్దుల్ సాద్ ఉన్నాయిస్ ను అభినందించిన సమాజ్ వాదీ పార్టీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అండర్ 14 ఏపీ క్రికెట్ టీం జట్టు సభ్యునిగా బాపట్ల జిల్లా నుండి ఎంపికైన ఏకైక క్రీడాకారుడు అబ్దుల్ సాద్ కు సోమవారం సమాజ్ వాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయం లొ పలువురు పెద్దలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజ్ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ అబ్దుల్ సాద్ భవిష్యత్తులో భారత జాతీయ క్రీడాకారుడిగా రాణించి బాపట్ల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని ఆశిస్తూ వారి ఎదుగుదలకు అవసరమైన సహాయ సహకారములు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సహకారంతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ శిక్షణ సౌకర్యాలు లభించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అబ్దుల్ సాద్ కు శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి క్రీడాకారునిగా తయారుచేసిన కోచ్ అమీర్ ను ప్రత్యేకంగా అభినందించారు. దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ స్థానిక విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ సాథ్ కు బూట్లు బహుకరించి కోచ్ అమీర్ ను దుశ్శాలువాతో అభినందించారు. లంబు సాంబయ్య సీనియర్ అడ్వకేట్ ఇరువురికి పుష్ప గుచ్చాలు అందజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలాషించారు. సీనియర్ బీసీ నాయకుడు మద్దిబోయిన తాతయ్య ఇరువురికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రు శరత్ కుమార్, గండికోట వెంకటరావు, గవిని కృష్ణ, బోయిన సూరిబాబు, దర్శి భాస్కరరావు, కొమ్మన బోయిన ఫణి కుమార్, గొర్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఫార్మసీ కళాశాలలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం



బాపట్ల, మేజర్‌న్యూస్: మొదటి సంవత్సరం ఫార్మ్.డి విద్యార్థులు, బి. ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో సోమవారము జ్యోతి ప్రజ్వలన చేసి సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ వై. లక్ష్మణ స్వామి ప్రముఖ ఆర్థోపెటిక్ సర్జన్, ఫౌండర్ చైర్మన్ గుంటూరు. ఆయన మాట్లాడుతూ ఫార్మ్.డి, బి ఫార్మసీ కోర్సెస్ ఉన్నతమైనవని, ముఖ్యంగా ఫార్మ్.డి కోర్స్ క్లినికల్ ఫార్మాసిస్ట్ గా ఎదగటానికి దోహదం చేస్తుందని, పేషెంట్ సెంట్రిక్ గా ఆరోగ్య సేవలు అందించడంలో ఫార్మ్.డి విద్యార్థులు విశేషంగా పనికొస్తారని వివరించారు. క్లినికల్ రీసెర్చ్ గా హాస్పటల్ ఫార్మసిస్ట్ గా, కమ్యూనిటీ ఫార్మసిస్ట్ గా వివిధ రకాలుగా వారు తమ సేవలందించవచ్చునని పేర్కొన్నారు. అంతేకాకుండా ఫార్మా కౌజు లాన్స్ డ్రగ్ సేఫ్టీ రెగ్యులేషన్ ఎఫైర్స్, చీనికల్ డేటా మేనేజ్మెంట్ విభాగాల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభ చాటొచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్స్ పాల్ డాక్టర్ టి. ఈ. గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ జి. నాగార్జున, డాక్టర్ ఎం రంగనాథరెడ్డి, డాక్టర్ టి. గోవర్ధన్ రెడ్డి, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం.నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ డి.వెంకయ్య చౌదరి, ట్రెజరర్ కోట వీరబ్రహ్మం, వైస్ ప్రెసిడెంట్ 1,2: వెంకట్రావు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 26న బీసీ రిజర్వేషన్లపై చర్చ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్ హోటల్ నందు భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల అంశంపై చర్చ కార్యక్రమం జరుగుతుందని 139 బీసీ కులాల రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. బీసీలు, కాపులు, ఇతర కులాల రిజర్వేషన్లపై కూడా పూర్తిస్థాయిలో చర్చ కార్యక్రమం జరుగుతుందని, రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యార్థి యువత వివిధ బీసీ సంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్ల శాతం పెంచకుండా బీసీ రిజ ర్వేషన్లలోనే వివిధ వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఇస్తూ సుమారు 60 శాతంగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీ జనాభా ఎంతో రిజర్వేషన్లు అంత కల్పించాలని డిమాండ్ చేద్దామని, బీసీ మేధావులారా మీ ఆలోచన చర్చ వేదికలో వినిపించాలని, ముఖ్యంగా కులగణనపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## ప్రజలకు సురక్షిత తాగు నీరందించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో సోమవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పర్యటించారు.11వ వార్డు విశ్వబ్రాహ్మణ కాలనీ, టీచర్స్ కాలనీ నందు పర్యటించి త్రాగు నీటి సరఫరా నమూనాలను సిబ్బందితో దగ్గరుండి తనిఖీ చేశారు. పట్టణ ప్రజలకు త్రాగు నీరు సరఫరా విషయంలో జాగ్రత్తలు వహించి సరఫరా విషయంలో సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. లీకులను గుర్తించి సత్వరమే బాగు చేయాలన్నారు. అనంతరం సూర్యలంక ప్రధాన రహదారి అంతర్గత రహదారుల మలుపుల వద్ద ఉన్న అనధికార ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షేక్ ఇమామ్, శివరామకృష్ణ ఉన్నారు.

## పొగాకు రైతులకు బేలు, పట్టలు పంపిణీ



కొండేపి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు బేలు, పట్టలు ఇచ్చే కార్యక్రమం సోమవారం నుండి నుండి ప్రారంభించడం జరిగింది. వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలియజేశారు. పొగాకు బోర్డు సభ్యులు బొడ్డపాటి బ్రహ్మయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి పట్టాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు రైతుల అభీష్టం మేరకు బెల్ పట్టా సైజును పెంచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క రైతు తమ బోర్డు పాస్ పుస్తకమును తప్పనిసరిగా తెచ్చుకొని పట్టలు తీసుకోవలసిందిగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ప్రకాశం జిల్లా ఆర్ఓ షేక్ బాజీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షల ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ఒంగోలు భారతీయ జనతా పార్టీ జిల్లా ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు పివి శివా రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ సరాల శ్రీనివాస రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, కొమరోలు మండల అధ్యక్షులు వి.వెంకట రామి రెడ్డి,జిల్లా కార్య దర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు సెగ్గం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పులి కృష్ణా రెడ్డి,మాజీ అధ్యక్షులు సరసన గంఢ్ర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు త్రోవగుంట శ్రీనివాసులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దామోదర్, సీనియర్ నాయకులు కె.నాగేశ్వర రావు పాల్గొనడం జరిగింది.

## మానవత్వానికి ప్రతిరూపం నారా లోకేష్: ఎంహెచ్పిఎస్ ఖలీల్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రతి అంశంలో నేనున్నాను అని ముందుండే మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ మస్కట్లో కడప వ్యక్తి మృతిపై ఎక్స్ ద్వారా నారా లోకేష్‌కి మృతదేహాన్ని త్వరితగతంగా భారతదేశానికి తరలించాలని విన్నవించటం జరిగింది. వెంటనే స్పందించిన నారా లోకేష్ జీవనోపాధి కోసం మస్కట్ వెళ్లి అన్సారీ మృతి చెందటం అత్యంత బాధాకరం వారి మృతదేహాన్ని భారతదేశానికి తరలించేందుకు సాధ్యమైన ఏర్పాట్లు చేస్తామని ఎక్స్ ద్వారా స్పందించడం నారా లోకేష్ మానవత్వానికి సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ అభినందనలు తెలియజేస్తున్నారు.

## శివాలయంలో శివస్వాముల పీఠం ఏర్పాటు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శివమాలధారణ స్వాములు సోమవారం కళశస్థాపన శివలింగం పీఠం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవ స్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యం లో ప్రత్యేక పూజలు చేసి శివలింగానికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహి ంచి అనంతరం అలంకరణ చేసి పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాలధారణ స్వాములు శివనామస్మరణ చేసి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీక రించారు. కార్యక్రమంలో పలువురు మాలధారణ శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో మొదలైన రీ సర్వే



తర్లుపాడు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తర్లుపాడు మండలంలో రీ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద తెల్లపాడు గ్రామమును ఎంపిక చేశారు. అందులో భాగంగా సోమవారం మండల తహసిల్దార్ యు.విజయభాస్కర్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు అందరు కలిసి రైతుల సమక్షంలోనే పొలంలో సర్వే చేసి హద్దులు చూపించి తెల్లపాడు రెవెన్యూ ఇలాకలో సర్వే ప్రారంభించారు. తాసిల్దార్ యు.విజయభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రీ సర్వేను ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు నేడు తెల్లపాడు గ్రామ రెవెన్యూ ఇలాకలో ఫ్రీ సర్వే ప్రారంభించడం జరిగిందని కావున గ్రామంలోని రైతులందరూ ఈ రీ సర్వే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో షేక్ నాగూర్ షరీఫ్, ఆదినారాయణ, శివకాశి, సర్వేయర్లు రవళి, కాశీ మస్తాన్, రవీంద్ర, వెంకట్ రెడ్డి, మనోహర్, నాగేశ్వరావు, వీఆర్ఏలు రసూల్, రంగారావు, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్స్ పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం ఉలవపాడు మండల శాఖ తరపున ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులు ఈ మెటీరి యల్ ను సద్వినియోగం చేసుకున్నట్లైతే మంచి మార్కులు సాధించవచ్చని ఉపా ధ్యాయులు సూచించారు. మెటీరి యల్ను ఉచితంగా పంపిణీ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కె.బాలేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## నారా లోకేష్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



వెలిగండ్ల, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎక్సక్టులై వేడు కలు పురస్కరించుకొని ముందస్తుగా మండలం లోని గుడిపాటి పల్లిలో టీడీపీ యూత్ నాయ కులు క్రికెట్ టోర్నమెంట్‌ను గత వారం రోజుల నుండి నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఇవాళ ఫైనల్ మ్యాచ్ జరగటం జరిగింది. ఈ ఫైనల్‌లో పి.ఎన్.వరం జట్టు మొదట బహుమతిని గెలుపొందారు. ఈ ఫ్రైజ్‌ను ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామల కాశీరెడ్డి రూ.20116లు, రెండవ ఫ్రైజ్ ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీడీపీ నాయకులు చిలకళ కృష్ణారెడ్డి రూ.15116లు, మూడవ ఫ్రైజ్ స్థానిక టీడీపీ మహిళా నాయ కురాలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు చేతల నర్సమ్మ రూ.10116లు ఇవ్వ టం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి, రైతు అధ్యక్షులు గుంటక నరసింహ రెడ్డి, టీడీపీ నాయకులు బేతం మనీష్, గోనా దేవదాస్, యటగిరి చిన్నరాజు, నారాయణ బాబు, వెన్నా వెంకటేశ్వర్లురెడ్డి, గోనా ఆమోష్, రిటైర్ టీచర్‌లు గోనా డేవిడ్ సాల్మన్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ప్రక్రియ ప్రారంభం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో రీ సర్వే ప్రక్రియ తిరిగి ప్రారంభమైంది. గత వైసిపి ప్రభుత్వ కాలంల చేపట్టిన రీ సర్వే రైతు సోదరులకు అనేక రకాలుగా, వివిధ సమస్యలతో ఇబ్బందిగా మారడంతో రైతులు నిరాశ చెందటంతో ఆ సమస్యలు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించే నేపథ్యంలో సోమవారం వీఆర్వో, వీఆర్ఏ ఒక టీంగా తయారయ్యి ఇలా 5 టీములు కొలచనకోట గ్రామంలో రీ సర్వే నిర్వహించారు. ఈ రీ సర్వేను మండల సర్వేయర్ అంజనా దేవి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ రఫీలు పర్యవేక్షించారు.

## జిల్లా పోలీసు 'స్పందన'కు 81 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 81 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల నుండి ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వయంగా అర్జీలు స్వీకరించి వారితో మాట్లాడారు. వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, డిసిఆర్బీ సీఐ దేవ ప్రభాకర్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలసిన కనిగిరి నూతన డిఎస్పీ యశ్వంత్

ఒంగోలు, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీలో భాగంగా కనిగిరి సబ్ డివిజన్‌కు నూతన డిఎస్పీగా పి.సాయిఈశ్వర్ యశ్వంత్ బాధ్యతలు స్వీకరిం చారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సబ్- డివిజన్ పరిధిలో క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, ఇతర అంశాలపై నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీకి పలు సూచనలు తెలియజేశారు.

## ఖో ఖో వరల్డ్ కప్ విజయసాధనలో మేకల సీతారామిరెడ్డి కృషి

-గల్లీస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఎదిగిన సీతారామిరెడ్డి

-ఖో ఖో అకాడమీ ద్వారా క్రీడాకారులకు చేయూత

-పలువురు ప్రముఖుల అభినందన



పంగులూరు, మేజర్‌న్యూస్: కృషి పట్టుదల ఉంటే ఏమైనా సాధించగల మని నిరూపిస్తూ జూనియర్ కళాశాల పిడి స్థాయి నుంచి వరల్డ్ కప్ టీం సెలక్షన్ నంబర్ గా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో అందరి మన్ననలు పొందారు పంగులూరు గ్రామానికి చెందిన మేకల సీతారామి రెడ్డి. ఢిల్లీలో జరిగిన మొట్టమొదటి ఖో ఖో వరల్డ్ కప్‌లో పాల్గొనేటువంటి భారతదేశ టీం సెలక్షన్ కమిటీలో నెంబర్‌గా మన రాష్ట్ర కార్యదర్శి మేకల సీతా రామరెడ్డి నామినేట్ అయి సేవలందించారు. విశ్వ విజేతగా భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా భారత జట్టు జైత్రయాత్ర సాధించి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. ఈ ఈనెల 13 నుండి 19 వరకు మన దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన మొట్టమొదటి ఖో ఖో వరల్డ్ కప్‌లో జట్టు ఎంపిక సభ్యునిగా మరియు వరల్డ్ కప్‌కు చెఫ్ డిమిషన్ ఆఫీసర్ ఎన్నిక కాబడిన మన రాష్ట్ర కార్యదర్శి ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, సౌత్ ఇండియా ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ ఎం సీతారామ రెడ్డి ఎన్నిక ద్వారా మన రాష్ట్ర కీర్తిని దేశ నలుమూలన పెంచారు. ఈ స్థాయికి చేరుకోవ డానికి అను క్షణం సహాయ సహకారాలు అందించినటువంటి రాష్ట్రచైర్మన్ గరటయ్య,ఒంగోలు నెంబర్‌ఆఫ్ పార్లమెంట్‌సభ్యులు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్,శాప్ చైర్మన్ రవినాయుడుకు మేకల సీతారామిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి పనులు వేగవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావించారు. ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం మూడో శనివారం మాత్రమే కాకుండా పారిశుద్ధ్య పనులను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటి వద్ద తడి , పొడి చెత్తను వేరు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. మీకోసం కార్యక్రమంలో వస్తున్న అర్జీలలో పంచాయతీరాజ్ శాఖకు చెందినవి రెండో స్థానంలో ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు. అర్జీలను పరిష్కరించడంలో పంచాయతీ సెక్రటరీ, ఈఓపిఆర్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకట నాయుడు, జడ్పి సీఈవో చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 22న ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 22వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులురెడ్డి ఒంగోలుకు వస్తున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటు లో ఉంటారని తెలిపారు. 10 గంటలకు కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామం వద్ద విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములను కేంద్ర విమానయాన సంస్థ జిల్లా అధికారులతో కలసి పరిశీలన చేస్తారు. మధ్యాహ్నం 1కి ఒంగోలులో మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారం కోరుతూ ఎఐటి యుసి నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి సిద్దయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మీటర్ రీడర్స్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 15 సంవత్సరాల నుండి 250మంది మీటర్ రిడర్స్‌గా పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్స్ వల్ల ఏండ్ల తరపడి పని చేస్తున్న రిడర్స్‌కి ఉపాధి దెబ్బ తింటున దని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కిం ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సతీష్ కుమార్, నారాయణ. డి. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## కేతగుడిపిలో పశువైద్య శిబిరం ఏర్పాటు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కేతగుడిపి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి కేతగుడిపి గ్రామ సర్పంచ్ దూదేకుల. పెద్ద మస్తాన్ రూ.15వేలు విలువ చేసే మందులు స్పాన్సర్ చేశారు. పశువైద్య డాక్టర్ సౌజన్య గొర్రెలు, మేకలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయటం జరిగింది అలాగే పాడి రైతులకు సీజనల్ వ్యాధులపై అవగాహన, చుడి పరీక్షలు, గర్భ కోశ వ్యాదుల చికిత్స, నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్ కవిత, శ్వేత, మనోజ్, భార్గవి గోపాలమిత్ర రామయ్య, రాము గ్రామ ప్రజా ప్రతినిధులు బుర్రి మల్లయ్య, పి.వెంకట కృష్ణ, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## లక్కవరం వ్యక్తికి అరుదైన ఆపరేషన్

### - రాష్ట్రంలోనే మొదటిది అని తెలిపిన వైద్యులు -



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్కవరంకు గ్రామానికి చెందిన జి.చిన్న రామయ్యకు గుంటూరు ప్రభుత్వ వైద్యులు అరుదైన ఆపరేషన్ చేశారు. బండి మీద వెళుతూ ఉంటే ట్రాక్టర్ గుద్ద డం వలన పక్కటె ముకలు, గుండెపై ఉండే స్టర్నల్ ఎముక విరిగి గుండెకు దగ్గరగా చొచ్చుకుపోయి ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా ఉండటంతో గుంటూరులో జాయిన్ అయ్యారు. హుటాహుటిన అక్కడి వైద్యులు ఉచితంగా స్టే రినల్ ప్లేట్స్ తెప్పించి సక్సెస్ ఫుల్‌గా స్టెబిలైస్ చేసి ప్లేట్స్‌లో ఫిక్స్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఆపరేషన్ తర్వాత సంతోషంగా డిశ్చార్జ్ చేశామని, ఈ తరహా ఆపరేషన్ రాష్ట్రంలో మొదటిది అని జిజిహెచ్ వైద్యులు తెలిపారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కడపరాజుపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు గోనుగుంట్ల నాగేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చిన ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌కు పెద్ద దోర్నాల్లోని నటరాజు కూడలిలో పెద్దదోర్నాల మండల వైఎస్‌ఆర్సిపి నాయకులు వైఎస్‌ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, ఎంపీపీ గుమ్మ పద్మజ భర్త గుమ్మ యల్లేష్, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కడపరాజుపల్లి గ్రామంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు గోనుగుంట్ల నాగేశ్వరరావు కుమార్తె పుష్పలంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు.

## దేవరపాలెంలో "గ్రౌండ్ ట్రూత్‌ఇంగ్ పనులు" ప్రారంభం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలంలోని దేవరపాలెం గ్రామంలో సోమవారం రీసర్వే కు సంబంధించిన గ్రౌండ్ ట్రూత్‌ఇంగ్ పనులను తహశీల్దార్ బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రాజేష్,. గ్రామ రెవిన్యూ అధికారి చంద్రశేఖర్, గ్రామ సర్వేయర్లు, గ్రామపెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి: ఎస్ఐ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రోడ్డుప్రమాదాల నివారణలో భాగంగా సోమవారం స్థానిక ఎస్సై బి.శివ రామయ్య ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించవద్దని, వెనకవైపున డోర్లు ఓపెన్ చేసి ప్రయాణికుల్ని కూర్చో బెట్టరాదని, అదేవిధంగా డ్రైవర్ సీట్ పక్కన ప్యాసింజర్స్‌ను కూర్చో బెట్టరాదని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, తాగి వాహనం నడపరాదని, వెహికల్ సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని సూచించారు.


**డాక్యుమెంట్ పోయినది**


ప్రకాశం జిల్లా ఒంగోలు రావి ఆంజనేయులు స్ట్రీట్ కు చెందిన చదలవాడ.సత్యవతి (భర్త) రామయ్య అను వారు ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్ గత 5.10.2024 తేదీన సంత నూతలపాడు తాసిల్దార్ కార్యాల యమునకు వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఆటోలో పోయినది. 1581/1979 నంబర్ గల డాక్యు మెంటు ఎవరికైనా దొరికిన ఎడల 9440525910 ఫోన్ నంబరుకు తెలియజేయవలసిందిగా కోరు చున్నాము.












# ఉప్పొంగిన జనాభిమానం

**అట్టహాసంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు - ఒంగోలులో అర్ధరాత్రి నుంచే మొదలైన సంబరాలు**

**బికే అపార్ట్‌మెంట్‌లో అభిమానుల మధ్య వేడుకలు - వల్లూరమ్మ గుడిలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు**

**స్వగ్రామం తూర్పునాయుడుపాలెంలో తల్లిదండ్రుల ఆశీస్సులు - టిడిపి కార్యాలయంలో అంబరాన్నంటిన బర్త్‌డే వేడుకలు**

**డిజేఆర్ ట్రస్ట్ ద్వారా జీజీహెచ్‌కు వీల్‌చైర్స్, పేదలకు తోపుడు బండ్లు, టాలెంట్ టెస్ట్ విజేతలకు స్కాలర్‌షిప్, సర్టిఫికెట్లు పంపిణీ**

**పుష్పగుచ్ఛాలతోశుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు కూటమి నేతలు**

**జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ళు - గజమాలలతో దామచర్లను సత్కరించిన అభిమానులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు సోమవారం ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని బర్త్‌డే వేడుకులను ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుంచే బికే అపార్ట్‌మెంట్‌లో సంబరాలు మొదలయ్యాయి. టిడిపి నేతలు, జనసేన నేతలు, అభిమానులు ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌లను కుటుంబ సభ్యులతో కలిసి దామచర్ల కట్ చేశారు. ఈ సందర్భంగా దామచర్లకు పూలబొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఉదయం దామచర్ల దంపతులు వల్లూరమ్మ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుంచి స్వగ్రామం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంకు వెళ్ళి తల్లిదండ్రుల ఆశీస్సులను



అందుకున్నారు. ఒంగోలు చేరుకొని రిమ్స్ వైద్యశాలకు డిజేఆర్ ట్రస్ట్ ద్వారా వీల్ చైర్స్ అందజేశారు. అనంతరం ఒంగోలు పార్టీ కార్యాలయంలో బర్త్‌డే సంబరాల్లో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజేపి నేతలు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, పోలీసులు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది, అభిమానులు పెద్ద ఎత్తున అక్కడి చేరుకొని పూల బొకేలతో శుభాకాంక్షలను తెలియజేశారు. అభిమానులు తీసుకొచ్చిన బర్త్‌డే కేక్‌లను కట్ చేశారు. మధ్యాహ్నం పిఏజీ ఫంక్షన్ హాలులో డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు స్కాలర్‌షిప్, సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. సాయంత్రం 33వ డివిజన్‌లో స్థానిక నేతలు ఏర్పాటు చేసిన బర్త్‌డే సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులు, ఇన్‌చార్జ్‌లు, టిడిపి, జనసేన, బిజేపి నేతలు, అభిమానులు, ప్రభుత్వాధికారులు, పోలీసులు, కార్యకర్తలు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు తరలిరావడంతో పార్టీ కార్యాలయం కోలాహాలంగా మారింది.





## ఎమ్మెల్యే జనార్ధన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన అనిల్

పొదిలి, మేజర్‌న్యూస్: టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు.

## ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, కుమార్, విజయ జ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 302 అర్జీలను వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ముత్తుములకు మాజీ సైనికులు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మాజీ సైనికులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని నంద్యాల హైవే లోని మాజీ సైనికుల క్యాంటీన్ వద్ద సరైన రోడ్డు వసతి లేక, గుంతల రోడ్డుతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించి గుంతల రోడ్డు పై మట్టిరోడ్డు వేసి వారి సమస్యను పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ దేశ సైనికుల పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఎంతో అభిమానంతో ఉన్నారని, తమకు సమస్య ఉందని తెలియగానే స్పందించి ఆర్మీ క్యాంటీన్ వద్ద రోడ్డు వేయించటం జరిగిందని వారికీ గిద్దలూరు మాజీ సైనికుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల అధ్యక్షులు కెప్టెన్ జీసీ అంకన్న, కెప్టెన్, ఎం.కోటారెడ్డి, నరేంద్ర ప్రసాద్, లక్ష్మి రంగయ్య, సతీష్, దేవసహాయం, అంకన్న, శ్యాంసన్, కేపీ వెంకటేశ్వర్లు, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జనార్ధన్‌కి గొల్లపూడి జన్మదిన శుభాకాంక్షలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకి కొర్రపాటి పాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొరపాటి రామయ్య జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**జరుగుమల్లిలో దామచర్ల జన్మదిన వేడుకలు**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీగా తెదేపా నేతలు ఒంగోలుకు తరలి వెళ్లారు దామచర్ల జనార్ధన్‌కు గజ మాలతో జరుగుమల్లి సీనియర్ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు. డీజే మరో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే తెదేపా నేతలు కోరారు.

# బుడ్డపల్లిలో భూ ఆక్రమణపై విచారణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయ్యిందని మీకోసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేయగా ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు భూ అక్రమణపై సమగ్ర విచారణ చేయాలనీ సిఫారస్సు చేయగా వెంటనే ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీగా మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్‌కు ఆదేశాలు ఇవ్వడంతో హుటా హుటిన బుడ్డపల్లి గ్రామంలో భూ ఆక్రమణ పై సమగ్ర విచారణ జరుపుగా గ్రామంలో కొందరు వ్యక్తుల కు గృహాలు లేవని ఆ భూమిని పేదల గృహాలకు ఇవ్వాలని కోరగా ఇండ్లు లేకుండా ఎవరైతే అర్హులు ఉంటారో వారు మాత్రమే అర్జీ ఇస్తే తదుపరి గృహాల ఏర్పాటుకు స్థలా లు కేటాయిస్తామని, ఇండ్ల పట్టాలు ఇస్తామని తెలి పారు. కార్యక్రమం లో తహసీల్దార్ యూ విజయ భాస్కర్, విఆర్ఓ కూనపులి ప్రకాశరావు, బుడ్డపల్లి టిడిపి నాయకులు నంద్యాల కాశయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం ఇంటర్న్‌సిటీ ప్రోగ్రాం ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు




బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ఐటిఐ నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బి ఏ, బి ఎస్ సి, బీకాం, బి సి ఎ, బి బి ఏ, బి ఫామ్ వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారికి ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్ లో నమోదు చేసుకోవాలి అని కోరారు. https:pminternship. mca.gov.in వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్‌షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్‌షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. వయస్సు: 21-24: ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హు లు అని, కావున బాపట్ల జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పి.ప్రణయ్ తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు ,8978886348, 986653 7945, 9966919485 నంబర్లను సంప్రదించగలరని కోరారు.

# నారాయణస్వామి దేవస్థానాన్ని సందర్శించిన ఆర్‌జెసి అజాద్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంను దేవాదాయశాఖ తిరుపతి ప్రాంతీయ సంయుక్త కమీషనర్ యస్.యస్.చంద్రశేఖర్ అజాద్ సోమవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ముందుగా ప్రాంతీయ సంయు క్త కమీషనర్ దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇఓ గిరిరాజు నరసింహబాబు అధ్వర్యంలో అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం రికార్డులు పరిశీలించి దేవస్థానం బహిరంగ వేలం పాటల పెండింగ్ బకా యిలు వసూలు చేసి జమచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గురించి అడిగి తెలు సుకుని భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పా ట్లు చేసి మహాశివరాత్రి ఉత్సవాలు విజయ వంతంగా నిర్వహించాలని పలుసూచనలు ఇఓ, సిబ్బం దికి చేశారు. కార్యక్రమంలో ఆర్‌జెసి చంద్రశేఖర్ అజాద్, ఇఓ గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ సిబ్బంది ఉన్నారు.

# గొర్రెల పెంపకం దారుల అభివృద్ధికి కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: గొర్రెల, మేకల పెంపకం దారుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ఒంగోలు రహదారిలో నిర్మించిన గొర్రెల మండిని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 20 లక్షల గొర్రెల సంతతి ఉంటే, అందులో ఒక్క కనిగిరి నియోజకవర్గంలోనే 5 లక్షల గొర్రెల, మేకల సంతతి ఉంటుందన్నారు. గొర్రెల పెంపకం దారులకు లబ్ధి చేకూర్చేందుకే కనిగిరిలో గొర్రెల మండిని ఏర్పాటు చేశామన్నారు. గతంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు గొర్రెల మండిని నిర్మిస్తే,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా నాయకులు దానిని పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంత గొర్రెల పెంపకం దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గొర్రెల మండిని ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో మాంసం ఫ్యాక్టరీని కనిగిరిలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటమన్నారు .గ్రామాల్లో పార్టీలకు అతీతంగా షీఫ్ సొసైటీలు ఏర్పాటు చేసుకొని వాటి సంఖ్యను పెంచుకోవాలని సూచించారు .ప్రభుత్వ రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి దంతులూరి ప్రకాశం, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి, హెచ్ఎమ్ పాడు, సి.ఎస్.పురం మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బి.వెంగయ్య, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, నంబుల కొండయ్య, అధికారులు రజనీ కుమారి, బేబిరాణి, నాయకులు, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పున: నిర్మాణానికి చంద్రబాబు కృషి



దర్శి, మేజర్‌న్యూస్: యువతకు ఉద్యోగాలు, భారీ పెట్టుబడుల లక్ష్యంగా దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత మనస్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దావోస్ పర్యటన విజయవంతంగా సాగడం మన అందరి అభివృద్ధికి, మన రాష్ట్ర అభివృద్ధికి ఒక శుభ సూచకమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో ఆంధ్ర రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జరుగుతున్న దావోస్ పర్యటనపై ఆమె మాట్లాడారు. ఏపీలో ఫార్మా రంగంలో స్విస్ పెట్టుబడులను అందించాలని, స్విస్ అంబాసిడర్ మృదుల్ కుమార్ తో సీఎం చంద్రబాబు లోకేష్ బృందం భేటీ విజయవంతంగా ముగియడం ఎంతో గర్వకారణమన్నారు. అదేవిధంగా మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు ఏర్పాటుకు కూడా సహకరించాలని కోరారు. ఏపీలో వరల్డ్ క్లాసు పిజిఏ గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు స్టాఫ్ క్రాఫ్ట్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ గారు సమావేశమై అందుకు సంబంధించి 15 రోజుల్లో అనుమతులు కూడా మంజూరు చేస్తామని చెప్పారన్నారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా రూపుదిద్దుకునేందుకు అవసరమైన అన్నీ అవకాశాలు వినియోగించుకునేందుకు మన అధినేతల పర్యటన సాగుతుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు, మరిన్ని పెట్టుబడులతో యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్ దావోస్ పర్యటనను అందరం స్వాగతిద్దాం అభినందిద్దామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల్లో సంక్షోభం నుండి అభివృద్ధి వైపు అడుగులు తీస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తూ పరిశ్రమల స్థాపనకు బాటలు వేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి మన నేతలు పడుతున్న కృషికి మనందరం వెన్నుదన్నుగా ఉండాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ కోరారు.

# పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసిన ఉద్యోగ సంఘం నాయకులు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ కమిషనర్ ఎం. కృష్ణ తేజ ను సోమవారం తాడేపల్లి లోని కార్యాలయంలో ఎపి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నేత పల్నాటి శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం నాయకుడు పులిపాటి అమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఎపి పంచాయతీ రాజ్ శాఖలో పలు కీలకమైన మార్పుకు శ్రీకారం చుట్టిన పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ కి ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు గురించి కమిషనర్ దృష్టి కి తీసుకొని రాగా సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని చెప్పారు.

# కార్మికులకు ప్రమాద బీమా ఉచిత సభ్యత్వం నమోదు చెయ్యాలి




బాపట్ల, మేజర్‌న్యూస్: అసంఘటిత రంగ కార్మికులందరికీ అధికారులు ఉచిత ప్రమాద బీమా సభ్యత్వ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ హాల్లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ పోర్టల్ ద్వారా ప్రమాద బీమా ఉచిత సభ్యత్వ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. 16 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారంతా పేర్లు నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు, రిక్షా కార్మికులు, ఇళ్లలో పని చేసే వారు, మత్స్యకారులు, అంగన్వాడి, ఆశా కార్య కర్తలు, ఉపాధి హామీ కూలీలు, చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ సభ్యత్వం లేని వారు, ఆదాయ పన్ను పరిధిలోకి రానివారంతా అర్హులేనన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పేర్లను నమోదు చేసుకోదల్చినవారు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, కార్మిక శాఖ కార్యాలయంలోనూ, లేదా నేరుగా eshram.ap.gov.In ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పేర్ల నమోదుకు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డునకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ ను వెంట తీసుకువెళ్లాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు పంపగానే సభ్యత్వం పొందినట్లు యు ఏ ఎన్ నెంబర్ వస్తుం దన్నారు. ఈ నెంబర్ ను అసంఘటిత రంగ కార్మికులు భద్రపరుచుకోవాలన్నారు. లబ్ధిదారులకు సామాజిక భద్రతతో పాటు ఇతర సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించినా, పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. పాక్షికంగా అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం వస్తుందన్నారు

# మాలధారణ స్వాములకు భోజనవితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు మాలధారణ చేసిన పలువురు శివస్వాములకు సిఎస్ పురం పంచాయతీ మాజీసర్పంచ్, టిడిపి నాయకులు మన్నేపల్లి చిన్ని రమణమ్మ దంపతులు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివస్వాములు భిక్షదాతలు మన్నేపల్లిచిన్ని రమణమ్మ దంపతులను పీఠం శేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు భిక్షవసతి కల్పించడం అభినందనీయమని భిక్షదాతలకు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలు కలిగించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో భోజనదాతలు మన్నేపల్లి చిన్ని రమణమ్మ దంపతులు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పలువురు స్వాములు పాల్గొన్నారు.

# పోలీసులచే "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించిన సీఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో ప్రభుత్వం "స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ.,ఎం సుబ్బారావు పోలీసులచే "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సి.ఐ., సుబ్బారావు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మరియు ఇతరులకు కూడా పరిశుభ్రత మరియు స్వచ్ఛత గురించి అవగాహన కల్పించవలసినదిగా పోలీసు సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు



పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు ఐదు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ పి. సింగారావు తెలిపారు. వీటిలో నూజిల్లపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన పుల్లెల సుబ్బయ్య, మద్దినేని ఆంజనేయులు భూమి వివాదాలకు సంబంధించి అర్జీ ఒకటి వచ్చిందని తెలిపారు. భూ సర్వే కి సంబంధించి 3 పాస్ బుక్ కు సంబంధించి ఒక అర్జీ కూడా వచ్చినట్లు తాసిల్దార్ సింగారావు తెలిపారు.

# కుందుర్రు చెరువు కట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో చెరువుకట్టపై గల వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు రెండు హుండీలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు సుమారు 15 వేల రూపాయల నగదు చోరీ జరిగి ఉండవచ్చునని గ్రామస్తులు తెలిపారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది





# ఘనంగా దామచర్ల పుట్టినరోజు వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసం వద్ద ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో దామచర్ల జనార్ధన్ భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం పంచాయతీ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి దామచర్ల జనార్ధన్ కృషి చేశారన్నారు. దామచర్ల హయాంలో ఒంగోలు నియోజక వర్గం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. దామచర్ల జనార్ధన్ చేసిన అభివృద్ధికి గత ఎన్నికల్లో ప్రజలు మరోసారి శాసనసభ్యులుగా గెలిపించారన్నారు. దామచర్ల జనార్ధన్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెద్దబాబు, మాదిరెడ్డిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మర్రిపూడి మాజీ ఎంపీపీ ఎర్రమోతి శ్రీనివాసులు, ప్రముఖ న్యాయవాది షేక్ షబ్బీర్, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, పొల్ల నరసింహారావు, సైనోడు, ముల్లా జిలాని, మహిళా నాయకులు గౌసియా, మెహరున్నిసా, షేక్ బుజ్జి జిలాని, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, రొళ్ల శ్రీను,మాజీ ఉపసర్పంచ్ షైక్ జిలాని బాషా, షేక్ సులేమాన్, పట్టణమైనార్టీసెల్ నాయకులు షైక్ ఖాసీం, సోమిశెట్టి చిరంజీవి, షైక్ సందాని, టెంట్ హౌస్ రాము, షైక్ షాహిద్, ఒగ్గు వెంకటరామయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రముఖ పారిశ్రామిక వేత్త 'చలువాది నాగేశ్వరరావు'కు ఘన నివాళులు

## ఎమ్మెల్యేలు, గ్రానైట్ యజమానులు, పలువురు ప్రముఖులు హాజరు- విస్తృతంగా సేవా కార్యక్రమాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ చలువాది నాగేశ్వరరావు దశదిన కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, చీరాల వైసీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్, గ్రానైట్ క్వారీ యజమానులు చలువాది బదరీ నారాయణ, శిద్దా భరత్, డా.మారం వెంకారెడ్డి, లక్ష్మీనారాయణ, వివా గ్రానైట్ నవీన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పలువురు ప్రముఖులు హాజరై ఘన నివాళులర్పించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ చలువాది నాగేశ్వరరావు తనయుడు పెరల్ గ్రానైట్ అధినేత చలువాది వెంకట నాగరాజ ధర్మపత్ని శ్రీదేవి, సాకేత్ రామానుజ, చలవాది కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. చీమకుర్తి, ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద మరియు ఒంగోలు గాంధీ రోడ్డులోని గాంధీ బొమ్మ వద్ద, శ్రీసత్య సాయి సమగ్ర విద్యా కేంద్రం నందు విద్యార్థులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా ఒంగోలు, పొదిలి, నైమిశారణ్యం, వనపర్తి, పాల్వంచ, పలు గోశాలల వద్ద కావలసిన పదార్థములు, వస్త్రములను అందజేశారు.

# వాడి వేడిగా కొనకనమిట్ల మండల సమావేశం

## మండల పరిషత్ తీర్మానం లేకుండా పనులు మంజూరుపై ఎంపీటీసీ సభ్యుల ధ్వజం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్తు తీర్మానం లేకుండానే అభివృద్ధి పనులు ఎలా మంజూరు చేశారని వైస్ ఎంపీపీ మెట్టు వెంకట్ రెడ్డి, గొట్లగట్టు ఎంపీటీసీ సభ్యుడు ఉడుముల రామనారాయణరెడ్డి, పలువురు సభ్యులు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్తు సమావేశపు హాలులో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీలకు తెలియకుండానే గ్రామ పంచాయతీలలో చిన్నారి కట్టతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుస్తు న్నాయని మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు రామ నారాయణరెడ్డి చెప్పారు. తొలుత ఇటీవల చెందిన కొనకలమిట్ల మాజీ ఎంపీటీసీ సభ్యుడు పిల్లి లక్ష్మీ నరసయ్య మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో కనిగిరి డి ఎల్ డి ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏవో ప్రసన్న రంగలక్ష్మి, ఎంఈఓ దాంగేసరిఫ్, వెలుగు ఏపీఎం సుధాకర్‌రావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బులేష్‌రావు, పిఆర్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, హౌసింగ్ ఇరిగేషన్ ఏఈలు శ్రీ నివాసరెడ్డి, జ్యోతి స్పజన, బ్రహ్మం,నాయక్, విశ్వనాథం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బైటమంజులూరులో భూముల రీసర్వే ప్రారంభం

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బైటమంజులూరు గ్రామంలో భూముల రీసర్వేని రెవెన్యూ అధికారులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంగులూరు మండల తాసిల్దార్ పి. సింగారావు మాట్లాడుతూ బైట మంజులూరు గ్రామంలో భూముల రి సర్వే ను ప్రారంభించామని తెలిపారు. ఈ రీ సర్వే కి రెవిన్యూ ఉద్యోగులతో ఐదు టీం లను ఏర్పాటు చేశామని చెప్పారు. అంతేకాకుండా రైతుల సలహాలు సంప్రదింపుల కోసం ఒక కేంద్రాన్ని కూడా గ్రామంలో ఏర్పాటు చేశామని ఇందులో వీఆర్వో, విలేజ్ సర్వేరు అందుబాటులో ఉంటారని, రైతులు ఏదైనా సమస్యలు ఉంటే వారికి తెలియజేయాలని సింగారావు కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రుక్మిణి, మండల సర్వేయర్ సురేష్, మాజీ సర్పంచ్ శివరాజు, పలువురు రైతులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పిఆర్సీ తండాలో పక్కా గృహాల నిర్మాణం చేపట్టాలని సబ్ కలెక్టర్‌కు వినతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న పిఆర్సి తండాలో నివసిస్తున్న పేదలకు పక్కా గృహాల నిర్మాణం చేపట్టాలని లంబాడి బడుగు బలహీన వర్గాల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు డి.మంత్రు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. గ్రామంలో 24మంది కుటుంబాల మహిళలు తమకు ఇంటి స్థలం, పక్కా గృహం నిర్మాణం కావాలని కోరుతూ సంతకం చేసిన అర్జీని మంత్రు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య, లంబాడి బలుగు బలహీన వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు డి.మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్లు అరెస్టు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పెద్దారవీడు ఎస్ఐ, తన సిబ్బంది, ఎస్‌బి ఏఎస్ఐ మాల్యాద్రితో కలిసి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.23,800లు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులోకి పరుస్తామని, మండలంలో ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేసిన సహించేది లేదని పెద్దారవీడు ఎస్సై హెచ్చరించారు.

# ప్రతి విద్యార్థి పోటీలలో పాల్గొనాలి: తహసీల్దార్



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి ప్రతి పోటీలలో పాల్గొనడం ద్వారా సమాజంలో సమస్యల పట్ల పరిపూర్ణత, అవగాహన సాధిస్తారని తహసీల్దార్ ఎం.వి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీలలో ప్రతి విద్యార్థి తప్పక పాల్గొనాలని అందులో బహుమతులు పొందడం ముఖ్యం కాదన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పోటీలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్ షారోన్ రాణి ప్రథమ స్థానం, శ్రీ మహర్షి పాఠశాల చెందిన సిహెచ్ సాయి దీక్షిత, సిహెచ్ ప్రసన్నలు ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారు. డిబేట్ పోటీలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం సుమయ, ఎస్ కే వి మహీన్ ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించగా, శ్రీ మహర్షి పాఠశాల విద్యార్థిని సిహెచ్ సాయి దీక్షిత తృతీయ స్థానంలో నిలిచారు. క్విజ్ పోటీలలో శ్రీ మహర్షి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ సాహితి, బి సహస్ర, పి నిరూపం తేజ్ లు విజేతలయ్యారు.

# జననేత దామచర్లకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

## జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

**– ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి వెంకటేశ్వర్లు**



పామూరు, మేజర్‌న్యూస్: జనం మెచ్చిన జననేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకు పామూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జన్మదిన వేడుకల కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు పాల్గొని పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడుతున్న దామచర్ల జనార్ధన్ రావు పది కాలాల పాటు ప్రజా దీవెనలతో చల్లగా ఉండాలని కోరారు.

## దామచర్ల జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అడుసుమల్లి, గుంటుపల్లి, పువ్వాడి



పామూరు,మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఒంగోలు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ విభిన్నప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వెంకట్రావు



పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకులు దంతులూరి వెంకటరావు సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.

## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట తదితరులు ఉన్నారు.

## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గునుపూడి





పొదిలి, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను కలిసి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్వామి రాజా, కారం శెట్టి కిషోర్ తదితరులు ఉన్నారు.

## దామచర్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గౌస్



పొదిలి ,మేజర్ న్యూస్ : టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఆయన వెంట తదితరులు ఉన్నారు.

## ఘనంగా దామచర్ల జన్మదిన వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీగా తెదేపా నేతలు ఒంగోలుకు తరలి వెళ్లారు. దామచర్ల జనార్ధన్‌కు గజ మాలతో జరుగుమల్లి సీనియర్ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి ఘనంగా సత్కరించారు. డీజే మరో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే తెదేపా నేతలు కోరారు.

## దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనాల



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనహృదయనేత, ఒంగోలు పట్టణ అభివృద్ధి ప్రదాత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌కి రాష్ట్ర పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరారు.

# ఖోఖోలో ప్రపంచ విజేతగా నిలచిన భారత్ జట్లకు అభినందనలు

### ఎంపి మాగుంట, రాఘవరెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఖోఖోలో తొలి ప్రపంచ కప్‌లో భారతదేశం తరపున సత్తా చాటి ప్రపంచ కప్ టైటిల్ సొంతం చేసుకున్న భారత పురుషుల, మహిళల జట్లకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ టైటిల్ కు భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహించిన ప్లేయర్స్‌లో మన ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి ఎంపికై అద్భుత ప్రదర్శనతో తన ప్రతిభను కనబరిచిన శ్రీ శివారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా నుండి భారతదేశం తరపున ప్రపంచ కప్‌కు ఎంపిక కావడం మన రాష్ట్రానికే గర్వకారణం. శివారెడ్డి అంతర్జాతీయ స్థాయి లో ఇంకా రాణించి మన జిల్లా కు ఇంకా మంచి పేరు తీసు కురావాలని కోరుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపిని సత్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం(షీప్ సొసైటీ)చైర్మన్ తోడేటి గోపి, మాజీ ఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్యలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా సన్మానించారు. సోమవారం కనిగిరి సమీపంలో ఒంగోలు రహదారి పొగాకు బోర్డు కార్యాలయం ఎదురుగా గొర్రెల, మేకల మార్కెట్ యార్డు ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, మాజీ ఎంపిపి టి.పి. అల్లూరయ్యలను సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో గొర్రెల, మేకల పెంపకందారుల ఆర్థిక సంక్షేమానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషిచేసి సొసైటీని రాష్ట్రంలో ఆదర్శంగా అభివృద్ధి చేయాలని చైర్మన్ తోడేటిగోపికి సూచించారు. పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారులు, నియోజకవర్గ, మండల టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, గొర్రెల సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ని కలసిన జిల్లా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇరువురు పలు విషయాలు మాట్లాడుకున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ హఠాన్మరణం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఆమోదగిరి పట్నం కేపాల్ కాలనీలో నివాసం ఉంటున్న సీని యర్ జర్నలిస్ట్ కొల్లిపర్ల సాంబశివరావు ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. సుదీర్ఘకాలంగా విలేకరిగా పనిచేస్తూ నిబద్ధత కలిగిన వ్యక్తిగా, చీరాల నియోజకవర్గంలో మంచి జర్నలిస్టుగా ఖ్యాతి పొందారు. ఛాతి నొప్పితో తన ఆఫీసులోనే కుప్పకూలడంతో వెంటనే ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు డాక్టర్ తెలిపారు. సాంబశివరావు మృతి పట్ల చీరాల, వేటపాలెం మండలంలోని పలువురు పాత్రికేయులు దిగ్భ్రాంతిని వ్యక్తపరిచారు. చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, పలువురు టిడిపి నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అక్షరం కోసం అనుక్షణం పరితపించిన యోధుడు సాంబశివరావు అని కొనియాడారు. ఆయన అంతిమయాత్రలో పలువురు జర్నలిస్టులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సాంబశివరావు మృతికి సంతాపం: ఎమ్మెల్యే ఏలూరి

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొల్లిమర్ల సాంబశివరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అన్నారు. సాంబశివరావు మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటు అన్నారు. సుదీర్ఘకాలం పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సమాజంలో అనేక సమస్యలపై స్పందిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేశారన్నారు. జర్నలిస్టుగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. సాంబశివరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే ఏలూరి ప్రార్థించారు.

## జర్నలిస్ట్ సాంబశివరావు మృతి పట్ల సంతాపం: ఆమంచి



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొల్లిమర్ల సాంబశివరావు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం తెలిపారు. ఆమంచి మాట్లాడుతూ ఆయన మృతి చాలా బాధాకరం అన్నారు. సాంబశివరావు మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటు అన్నారు. సుదీర్ఘకాలం పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసే మంచి గుర్తింపు ఉంది జర్నలిస్టుగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. సాంబశివరావుకు ఇద్దరు కుమార్తెలు వారు చదువు విషయంలో నేను అండగా ఉంటానని ఆమంచి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## నల్లమల అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం




పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధి లోని మొట్ల మల్లికా ర్జునపురం నల్లమల అటవీ ప్రాంతంలో నం ద్యాల నుండి దోర్నాల వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని సోమవారం మధ్యాహ్నం 12 గంట లకు గుర్తు తెలియని కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొ ట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న నంద్యాలకు చెందిన ప్రభాకర్‌కి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొర్రపోలు ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది ఈ.ఎం.టి సతీష్ ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన ప్రభాకర్‌ను ముందుగా కొర్రపోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సేవలు అందించారు. కుడికాలు ఫ్రాక్చర్ అయిన ట్లుగా గుర్తించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం పెద్ద దోర్నాల సి.హెచ్.సి (కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్)కు తరలించారు. ప్రభుత్వ వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# మురికి కూపంలా పల్లెలు.. పట్టించుకోని అధికారులు



- దోమకాటుతో విషజ్వరాలతో మంచాన పడుతున్న కాలనీవాసులు
- సకాలంలో వైద్యం అందక గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- చోద్యం చూస్తున్న పంచాయతీ వైద్య ఆరోగ్యశాఖ

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెరిదేపి గ్రామంలో గత కొన్ని రోజులుగా యస్‌సి కాలనీలో ప్రతి ఇంటిలో ఒకరు లేక ఇద్దరు విషం జ్వరాల బారిన పడి అల్లాడిపోతున్నారు కాలనీలో సైడు కాల్వల నిర్మాణం జరిగి నప్పటికీ సైడు కాల్వలలో పేరుకు పోయినటువంటి మురికిని తొలగించకపోవడంతో ఆ ప్రాంతంలో దోమలు వృద్ధి చెంది అవి కుట్టి కాలనీ వాసులు తరచు జబ్బులు బారిన పడుతున్నారు కాలువలో పెరుగు పోయిన మురికిని తొలగించకపోగా ఆ ప్రాంతంలో కనీసం గుప్పెడు బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేశారు కాలువలోని చెత్తాచెదారం కుళ్ళి దుర్గంధం వెదజల్లాడంతో కాలనీవాసులు నానా అవస్తలు పడవసి వస్తుందంటున్నారు అదేవిధంగా నియోజకవర్గ కేంద్రం అయినటువంటి కొండేపిలో గత నాలుగు రోజుల క్రితం దోమకాటుకి గురి అయినటువంటి దేపూరి వీరబ్రహ్మయ్య విషజ్వరం తగిలి ఒంగోలులో చికిత్స పొందుతూ ఆదివారం నాడు మృతి చెందారు సమాచారం తెలిసి ఒకరు ఇద్దరు తెలియకుండా మండలంలో చాలామంది విషజ్వరాల బారిన పడి విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్న సంబంధిత అదికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీలో వైపు దృష్టి సారించి గాలిలో కలుస్తున్న కాలనీ వాసులు ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శివ స్వాములకు అన్నదానం ప్రారంభం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ గంగా పార్వతీ చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు శివ స్వాములకు శివదీక్ష స్వాముల సమితి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ నేపథ్యం శివదీక్ష మాలధారణలోనున్న అల్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ రెండు యుగాల నుండి శివకేశవ క్షేత్రం ఎంతో ప్రాచుర్యం కలిగి ఉన్నదని అదేవిధంగా 1997వ సంవత్సరం నుండి శ్రీ గంగా పార్వతీ చెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నాంది పలకడం జరిగిందన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం దాతల సహకారంతో పెద్ద దోర్నాల మండల పరిధిలోని శివదీక్ష మాలధారణలోనున్న శివ స్వాములకు 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని శివమాలధారణలో నున్న శివ స్వాములు సద్వినియోగపరచుకోవాలన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం దాతలు తమకు తోచినంత విరాళం ఇవ్వచ్చునని తెలియజేశారు. ఎంతో పురాతనమైన దేవాలయాన్ని అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందించి శ్రీ గంగా పార్వతి చెన్నమలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తోడ్పాటును అందించాల న్నారు. విరివిగా విరాళాలు అందించి శివపార్వతుల కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

# కత్తెర పురుగును నివారించి మొక్కజొన్న పైరును కాపాడుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: జొన్న,మొక్కజొన్న పైరు పొలాల్లో కత్తెర పురుగు నివారణకు రైతులు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని బాపట్ల కృషి విజ్ఞాన కేంద్రం ప్రత్యేక అధికారి డాక్టర్ మురళీధర్ నాయక్ సూచించారు. సోమవారం మండలంలోని జంపని గ్రామంలోని జంపని, బూతుమల్లి,గ్రామాల్లో పంటపొలాలను పరిశీలించారు. మొక్కజొన్న లో పురుగు నివారణకు అట్రాజిన్ 120 గ్రాములు,200లైట్ నీటిలో మరియు జొన్న లో అట్రాజినే 800 గ్రాములు/250 లీటర్ల నీటిలో కలిపి విత్తిన రెండు రోజుల లోపల తడి నెల పై చల్లాలన్నారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు నివారణకు 25-30 రోజుల లోపు ఐదు శాతం నీమ్ ఆయిల్ 5 మిల్లీ లీటర్లు,ఒక లీటర్ నీటికి స్ప్రే చేయాలన్నారు. పేనుబంక నివారణకు మెథ్యెడే మేషన్ మరియు డిమేతోస్టే 2 మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటికి స్ప్రే చేయాలని తెలియచేసారు. సస్యరక్షణ లో మంచి ఫలితాలు పొందాలంటే ఎకరాకు సిఫరాసు చేసిన మందును 200 లీటర్ల నీటిలో కలపాలని తెలియజేసారు. రైతు శిక్షణ కేంద్రం అధికారి సయ్యద్ హక్తర్ హుస్సేన్, మండల వ్యవసాయాధి కారి చందవోలు సునీత,వి ఎ ఎ లు, రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.నజీర్ షేక్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యములో జాతీయ భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి ట్రాఫిక్ వాలంటీరింగ్ కార్యక్రమం బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ కు చెందిన 25 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహనా కల్పించడానికి ముందుకు వచ్చారు. గుంటూరు నెహ్రూ యువకేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. నజీర్ షేక్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలని ప్రతి ఒక్కరూ పాటించాలని, అతి వేగం ప్రమాదానికి దారి తీస్తాయని అన్నారు. బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి బి వి రంగారావు మాట్లాడుతూ వాహన దారులు కొద్దిపాటి జాగ్రత్తలుతీసుకుంటే ప్రమాదాల నుంచి దూరమయ్యే అవకాశం ఉంది అన్నారు అలాగే ట్రాఫిక్ వాలంటీర్లుగా ముందుకు వచ్చిన విద్యార్థులును అభినందించారు. అనంతరం వాలంటీర్లకు మై భారత్ టి షర్ట్స్, కాప్ లను అతిథులు అందజేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ డీన్, స్టూడెంట్ అఫైర్స్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొ.డి నిరంజన్ బాబు, డా. కే రాజేంద్ర, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ డా.ఎ. నరేంద్ర కుమార్, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ ఐ పి. సుబ్బారావు పాల్గొన్నారు.

## పచ్చవలో పశు వైద్యశిబిరం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం సోమవారం పశు వైద్య అధికారిణి జై.శ్రావణి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దూడలకు గేదెలు, గొర్రెలు, మేకలకు నటుల నివారణ మందులు తాగించడం జరిగిందన్నారు. జోడి పశు వులను ఎదకు రాణి మరియు తిరగకట్టు పశువులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆరోగ్య శిబిరం ద్వారా 45 పశు పోషకులకు లబ్ధి పొందినట్లు హామీ సందర్భంగా తెలిపారు. ఆరోగ్యం బాగా లేని పశువులకు చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో జేబీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పశుపోషకులు పథకాలను సద్వినియోగం చేసుకోండి



మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభు త్వం పశుపోషకులకు అందిస్తున్న పథకా లను సద్వినియోగం చేసుకోవాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. సోమవారం పశువైద్యశాల నందు వైద్యులు మాధవిలత అధ్యక్షత నట్టల నివారణకు ఉచిత మందు పంపిణీ చేశారు. మూగజీవుల రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. రాయితీపై ఇస్తున్న విత్తనాలు, గడ్డి, మందులను వినియోగించుకోవాలి సర్పంచ్ సతీష్ కుమార్ కోరారు. 70 గేదెలు, 80 దూడ లు, 31పశువులకు మందులు ఉచి తం గా పంపిణీ చేసినట్లు పశువైదులు మాధ విలత తెలిపారు. గ్రామస్తులు కండిమల్ల రామ కోటేశ్వరరావు, రంగబాబు, గోరంట్ల లింగయ్యలు పశువైద్యశాలలో అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ అశ్వని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ఆరోగ్య సదస్సు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక టి ఎమ్ రావ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాచర్ల వెంకటేశ్వరరావు సహకారంతో విద్యా ఆరోగ్య సదస్సు కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. మన ఆరోగ్యా లను కాపాడేవి ప్రస్తుత ఆధునిక పోకడలు మన ఆరోగ్యా న్ని ఎలా చెడగొ డుతు న్నాయి అనే విషయాలను అవని గడ్డ ప్రసాద్, ధనుం జయ,హెల్త్ సూపర్వై జర్,డాక్టర్ శ్రీనివా సరావు, పాఠశాల కోఆర్డినేటర్ ఉమా మహేశ్వరరావు,హెడ్ మాస్టర్ చందులూరి రామకోటేశ్వ రరా వు,ఇన్చార్జ్ హెడ్ మిస్ట్రెస్ కోటేశ్వ రమ్మ బాలబాలికలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపార్వతి సత్య రత్న, మురళీధర్ రావు, సుబ్బా రావు,అనూల్ హక్ తదితర ఉపాధ్యాయని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల అధ్యక్షుడిగా రమేష్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులుగా చొప్పర రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన మండల రేషన్ డీలర్ల అసోసియే షన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా రమేష్, ఉపాధ్యక్షునిగా మేరీస్ బాబు, గౌరవ అధ్యక్షునిగా గోపాలం కోటేశ్వరరావు,కార్యదర్శిగా జల్లి దేవపాల్,ట్రెజరర్గా మద్దుల గాయత్రి ఎంపిక య్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎల్లమాటి భాస్కరరావు,డి జై కుమార్, బొల్లిముంత సాంబశివరావు, విష్ణుములకల ఉమామహేశ్వరరావు,గరిక జ్యోతి,సుభాషి ని,పద్మజ, వీరయ్యలు ఎంపికైనట్లు తెలియజేశారు.డీలర్ల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు పూరిల్లు దగ్ధం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని పల్లికోన గ్రామ ంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు పూరిల్లు పూర్తిగా దగ్ధం అయిన సంఘటన సోమవారం సాయ ంత్రం జరిగింది.గ్రామానికి చెందిన లుక్కా, నాగరాజు, లుక్కా శివ కోటేశ్వరరావు లకు చెందిన పూరిల్లు ఈ ప్రమాదం లో పూర్తి గా కాలిపోయాయి.ఈ ప్రమాదం కారణంగా షుమారు రెండు కుటుంబాలకు లక్షరూపాయి పాయలకు పైగా నష్టం వాటిల్లిందని,రెండు గ్యాస్ సిలిండర్లు పే లిపోయాయని, కట్టుబట్టలతో మిగిలామని బాధితులు తెలిపారు.సంఘటన స్థలాన్ని గ్రామ రెవెన్యూ అధికారి అంబటి ప్రసాద్ పరిశీలించి వెళ్లారు.

## ప్రభావతికి ప్రతిభా పురస్కారం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రో లు గ్రామానికి చెందిన సాహితీ వేత్త,నంది అవార్డు గ్రహీత దొంతు ప్రభావతి ఈనెల 21వ తేదీన విజయవాడలో జాతీయ ప్రతిభా పురస్కారం అందుకో నున్నారు. రైటర్స్ ఫోరం,వరల్డ్ పోయెట్రీ అకాడమీ,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, అంతర్జాతీయ సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ప్రతిభా పురస్కారా నికి ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని ఆమె ఆదివారం తెలిపారు. ఈ మేరకు భట్టిప్రోలుకు చెందిన పలువురు మేధావులు, విద్యావేత్తలు,సాహితీవేత్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఆళ్లమూడిలో మినీ గోకులం ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.2.30 లక్షల రూపాయలతో చేబ్రోలు సునీత ఇంటి వద్ద నిర్మించిన మినీ గోకులం ఈరోజు గ్రామ సర్పంచ్ పెద్దిశెట్టి రాం బాబు మరియు ఎంపీడీవో ఎస్.వెంకటరమణ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉపాధి హామీ నిధులతో మినీ గోకులాలను త్వరి తగతిన నిర్మించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పెద్దిశెట్టి రాంబాబు,ఈఓపిఆర్డి టి.ఊహా రాణి,ఏపీవో శివపార్వతి,స్థానిక నాయకులు రాజులపాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి.ప్రదీప్ కుమా ర్,టీఏ సుధీర్,ఫీల్డ్ అసిస్టెంట్ రత్నకుమారి,ఆదిన తాం డవకృష్ణ,సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పామూరు, మేజర్న్యూస్: జాతీయ పశువైద్య నియంత్రణ పథకం సౌజన్యంతో టిడిపి కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్య క్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో పశు వైద్య శిబిరాల వాల్ పోస్టర్ ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ పశు సంపదను వృద్ధి చేసుకునేందుకు పశువుల ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉచితంగా గ్రామాల్లో టిడిపి ప్రభుత్వం ద్వారా నిర్వహించే పశువైద్య శిబిరాలను పాడి రైతులు అందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశుసంపద అభివృద్ధి లో భాగస్వా ములు కావాలన్నారు. పశు వైద్య శిబిరాల వాల్ పోస్టర్ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీ సాయి, బాషా, ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, మన్నం రమణ య్య, పూనాటి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేయండి



కొమరోలు, మేజర్న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, వాలంటీర్లు అందరు బాధ్యతగా పనిచేసే పొదుపు సంఘాలలో ఉన్న గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి మహిళను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి సోమవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతు లలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వయోజన విద్య సూపర్వైజర్ చౌడిరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ఈనెల 23 నుండి ఫిబ్రవరి నెల 19 వరకు గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను పొదుపు సంఘాలలోని శిక్షణ పొందిన వాలంటీర్ల ద్వారా అక్షరా స్యులుగా చేయటానికి కార్యక్రమాన్ని తలపెట్టిందని, అందు లో భాగంగానే అన్ని రకాల మెటీరియల్స్ కూడా ఏర్పాటు చేసి ప్రణాళిక ఏర్పాటు చేసింది. వాలంటీర్లు అందరు కూడా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రభుత్వం అందించిన వాలంటీర్ గైడ్ ద్వారా అలాగే, స్మార్ట్ ఫోన్లో అందించే వీడియో లెసన్ల ద్వారా నిరక్షరాస్యులైన మహిళలకు అనుకూల సమయాన్ని నిర్ణయించుకొని, ఆ సమయంలో వారికి విద్యను అందించే ప్రయత్నం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మీ రంగారెడ్డి, ఎపిఎం రంగనాయకులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, సీసీలు వాలంటీర్లు పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యుల విజయకేతనం



గిద్దలూరు, మేజర్న్యూస్: పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఈ నెల 18, 19 తేదీలలో జరిగిన అంతర్ జిల్లా టెన్నిస్ టోర్నమెంట్లో గిద్దలూరుకు చెందిన టెన్నిస్ క్రీడాకారుడు కే.కోటయ్య గౌడ్, శశిభూషణ్ రెడ్డి భాగస్వామ్యంలో 65 సంవత్సరాల వయసు పైబడిన విభాగంలో ఫైనల్లో గుంటూరు జిల్లాకు చెందిన టెన్నిస్ క్రీడాకారులు టీవీ రావు, తిరుపతి రెడ్డిలపై 7-2 స్కోరుతో విజయం సాధించి ప్రథమ స్థానంలో టెన్నిస్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు అదేవిధంగా పురుషుల విభాగంలో కంభం ప్రాంతానికి చెందిన అశోక్ దత్ టెన్నిస్ క్రీడాకారుడు రన్నర్స్ ట్రోఫీని కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జి.కె.మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ కోటయ్య గౌడ్ ఇదేవిధంగా మరిన్ని విజయాలు సాధించి గిద్దలూరు ప్రాంతానికి పేరు, ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షించారు గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.సి.హెచ్.రంగారెడ్డి మాట్లాడుతూ ఈ విజయాలు టెన్నిస్ క్రీడాకారులకు స్ఫూర్తిని కలిగిస్తాయని అన్నారు రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి, టెన్నిస్ కార్యదర్శి వీర రాఘవులు, శివప్రసాద్, చంద్రశేఖర్, ఖాదర్ బాషా, టపావళి, రంగయ్య, మహేష్ కుమార్, టెన్నిస్ కోచ్ మురళీమోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, డా.శ్రీనివాసులు, డా.సందీప్ డా.సతీష్ మొదలగు టెన్నిస్ క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

# బిసి ఇ బీసీ లోన్లు ప్రక్రియ ఆలస్యం : ఎం వెంకటేశ్వరరావు

బాపట్ల మేజర్న్యూస్: బాపట్ల జిల్లాలో ఉన్న బిసి, ఇ.డబ్ల్యూ.ఎస్ (ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ), కాపు అనగా (కాపు బలిజ, తెలగ, ఒంటరి కుల ములకు చెందిన లబ్ధిదారులకు బ్యాంకు అనుసంధా నము తో సబ్సిడీతో కూడిన ఋణములకు సంబందించి అర్హత కలిగినలబ్దిదారులు ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ నందు షెడ్యులు ప్రకారము 08.01.2025 నుండి 16.01.2025 వరకు అప్లై చేసుకొనుటకు అవకాశము కలదు కాని ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ కొన్ని సాంకేతిక కారణముల చేత అలస్యమగుట వలన ఇంత వరకు ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ అప్లై చేసుకొనుటకు అందుబాటులోకి రాలేదని తెలియజేశారు. 16.01.2025 తేదితో గడువు ముగిసిన విషయమై లబ్దిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన వెంటనే తదుపరి తేదీలు పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతామన్నారు.

# వయోజనులకు అక్షరాస్యత కోసం 'ఉల్లాస్'



బల్లికురవ, మేజర్న్యూస్: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని వాలంటరీ టీచర్స్ కి, వివోఏలకు ఏంఇఓ రమేష్ తెలిపారు. సోమవారం బల్లికురవ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం నందు వాలంటరీ టీచర్స్ కి మరియు వివోఏలకు ఉల్లాస్ ప్రోగ్రాం పై శిక్షణ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాశులకు పాఠాలు ఎలా చెప్పాలి,చదువు వలన కలిగే ప్రయోజనాలు, చదువు లేకపోతే వచ్చే నష్టాలు గురించి తెలియజేయాలని కోరారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయనిర్మల, మండల సమాఖ్య అధ్యక్షులు రమాదేవి, ఏపియం తూమాటి రాజారావు, సీసీ రవి పేరయ్య, వాలంటీర్ టీచర్స్, విఓఏలు అకౌంటెంట్స్ మల్లేశ్వరి, అంకిత తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్



టంగుటూరు, మేజర్న్యూస్: టంగు టూరు మండలం మర్లపాడు గ్రామంలో సోమవారం ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు పోలీసు లు తెలిపారు. అరెస్టు చేసిన పేకాట రాయుళ్ల వద్ద నుండి రూ.27,440లు నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీ సులు తెలిపారు. వీరిని ఒంగోలు కోర్టు కు హాజరపరచనున్నట్లు తెలిపారు. మం డలంలో పేకాట, కోడి పందాలు ఆడ ట ం చట్టరీత్యా నేరమని, అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటా మ ని ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## డిఎస్పీగా సాయి ఈశ్వర్ యశ్వంత్ బాధ్యతలు



కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా పి.సా యి ఈశ్వర్ యశ్వంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనం తరం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. డివిజన్ పరిధిలో క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్ట వ్య తిరేక, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ఇతర అంశాలపై నిర్వహిం చాల్సిన విధులు, బాధ్యతల పట్ల డిఎస్పీ కి జిల్లా ఎస్పీ పలు సూచనలు తెలియజే శారు.

## టి.ఎస్.పురం రోడ్డుకు నిధులు కేటాయించాలి



దర్శి, మేజర్న్యూస్: త్రిపుర సుందరి పురం పెద్ద ఉయ్యాల వాడ రోడ్డుకు నిధులు కేటాయించి రోడ్డు నిర్మాణం చెపట్టాలని ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని దర్శి నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ కోరారు. మంగళగిరి లోని టీడీపీ కార్యాలయంలో ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలిసి రాజ పల్లి నుండి బొద్దికూర పాడు డబల్ రోడ్డు, పెద్ద ఉయ్యాల వాడ నుండి టీఎస్ పురం రోడ్డు వేయించాలని దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ కోరారు. దాని కి సానుకూలంగా స్పందించినా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిధులు కేటాయి స్తాన ని హామీ ఇచ్చారని, వెంటనే మంత్రి ఈ.ఎ న్.సికి పంపినట్లు బాలకృష్ణ తెలిపారు.

## మున్సిపల్ ఉద్యోగులు రెడ్ క్రాస్ సభ్యత్వం

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపుమే రకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో బాపట్ల పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న 50 మంది ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా నమోదు చేసుకున్నారు. మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి పర్యవేక్షించారు.

## అర్హులైన వారికే సామాజిక పెన్షన్లు

- డీఎంహెచ్వో డాక్టర్ ఎస్ విజయమ్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ బాపట్ల శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో మొదటి విడత సామాజిక పెన్షన్స్ పునః పరిశీలన కేంద్రాన్ని డాక్టర్ ఎస్ విజయమ్మ తనిఖీ చేశారు. గత ప్రభుత్వంలో అనేకమందికి దొంగ పెన్షన్లు సిఫార్సులు ద్వారా మంజూరు చేపించుకున్నారని అలాంటివారిని తొలగించి అర్హులైన వారికే పెన్షన్ అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజువల్ స్క్రీనింగ్ టెస్ట్ అసెస్మెంట్ జరుగుతుందని తెలిపారు. స్థానిక కంటిచూపు వైద్య నిపుణులు కాకుండా దూర ప్రాంత కంటిచూపు వైద్య నిపుణుల ద్వారా తనిఖీ చేపిస్తున్నామని అన్నారు. నరసరావుపేట నుండి డాక్టర్ సురేష్ కుమార్, తెనాలి నుండి డాక్టర్ చిన్నమ్మ పాల్గొన్నారు. రోజుకు 40 మందికి మాత్రమే తనిఖీ చేసి నిర్ధారిస్తామని ఆ వివరాలు పై అధికారులకు పంపుతామని తెలిపారు. అలాగే సోమవారం జనవరి 20 నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగుతున్న లెపర్సీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ లో వచ్చు వైద్య నిపుణులకు ప్రజలు సహకరించాలని కోరారు. లెపర్సీ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కేతనకొండ ఎన్ సి సి క్యాంపులో ప్రతిభ చూపిన భట్టిప్రోలు విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత రెండవ తేదీ నుండి కేతనకొండలో జరిగిన ఎన్ సి సి క్యాంపులో భట్టిప్రోలు కు చెందిన విద్యార్థులు సాంస్కృతిక మరియు క్రీడా విభాగంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందినట్లు భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరు రామకోటేశ్వర రావు తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలీబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని సయ్యద్ మునీరా ప్రథమ బహుమతి అందుకున్నదని, పాటల పోటీలలో సైతం అద్భుతమైన ప్రతిభను కనబరిచి సయ్యద్ మునిరా, నందం జాహ్నవి బహుమతులు పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు పులికొండ మల్లికార్జున రావు అభినందించారు. ఆయనతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు మురళీధర్ రావు,బెల్లంకొండ శ్రీనివాసరావు, చేబ్రోలు శ్రీనివాసరావు,శ్రీ సత్య రత్న,తదితరులు, విద్యార్థినులను అభినందించారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం కు శ్రద్ధ చూపండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. వినతపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ శాఖలో 28 అర్జీలు పెండింగ్ లో ఉంటే ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీ, వివిధ శాఖల్లోనూ పెండింగ్ లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కుల గణన సర్వేలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారంపై వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులతో సమీక్షించారు. బాపట్ల మండలంలో 22 అర్జీలు, బల్లికురవలో ఐదు, చీరాల పట్టణంలో మూడు, గ్రామీణ ప్రాంతంలో నాలుగు అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన 156 అర్జీలను సత్వరమే పరిష్కరిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, సంబంధిత అధికారులకు యాప్ లో నిక్షిప్తం చేయాలన్నారు. అర్జీల పరిష్కారం తదుపరి సంబంధిత ప్రజా ప్రతినిధులకు సమాచారం పంపాలని ఆదేశించారు.పీజీఆర్ఎస్ లో 145 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ లో అర్జీలు ఇవ్వడానికి సుమారు 200 మంది వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 58 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ బన వైవిధ్యం పై అవగాహన సదస్సు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలో సిఐఎఫ్ ఓ ఆర్ - ఐ సి ఎఫ్ ఓ ఆర్ ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ మాస్టర్ ట్రైనర్ ఒరియంటేషన్, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం వ్యవసాయ వన వైవిధ్యంపై అవగాహన కల్పించడం, దీని పద్ధతులు, ప్రయోజనాలపై సమగ్ర జ్ఞానాన్ని అందించడమే. ఈ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేసేందుకు రెండు దశలుగా రూపకల్పన చేశారు. నాలుగు రోజుల తరగతుల్లో వ్యవసాయ వన వైవిధ్యం సంబంధించిన అవకాశాలు, విధానాలు, నరుకు నిబంధనలు, అనుకూలమైన చెట్టు జాతులు, కార్బన్ క్రెడిట్స్ వంటి అంశాలపై బోధనలు ఉంటాయి. ఐదవ రోజు నర్సరీలు, ప్రదర్శన ప్రాంగణాలకి ఫీల్డ్ విజిట్ చేయనున్నారు. ఈ దశలో హార్టికల్చర్, డి ఆర్ డి ఏ విభాగాల నుంచి 80కి పైగా సభ్యులు, అలాగే ఎన్జీవో, రైతుల ఉత్పత్తిదారుల సంస్థలు, స్వయం సహాయక బృందాలు, ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. రెండవ దశలో ఈ మాస్టర్ ట్రైనర్లు గ్రామ స్థాయిలో ఒక రోజు స్టెప్‌డౌన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి ట్రైనర్ తమ క్లస్టర్లలో సుమారు 80 మంది రైతులను వ్యవసాయ వన వైవిధ్యం, దీని సంబంధిత ప్రయోజనాలపై శిక్షణ ఇస్తారు. ఈ లక్ష్యం ద్వారా జిల్లా వ్యాప్తంగా 5000 మందికి పైగా రైతులను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ పి. ప్రసూన రాణి, జిల్లా అటవీ అధికారి టి భీమయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి జెన్నెమ్మ, డి ఆర్ డి ఎ పి డ పద్మ, వివిధ ఎన్జీవోల ప్రతినిధులు, టి ఓ ఎఫ్ ఐ ప్రోగ్రామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్. శైలేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం టి ఓ ఎఫ్ ఐ రాష్ట్ర అసోసి యేట్ బి. ప్రతాప్ నాయక్ సమర్థ నిర్వహణలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థిరమైన వ్యవసాయ వన వైవిధ్య పద్ధతులను ప్రోత్సహించడం, గ్రామీణ రైతులకు ముఖ్యమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు.

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి: దడాల సుబ్బారావు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి తక్షణమే భర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. రాజ్యసభ సమావేశాల్లో కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల చులకనగా మాట్లాడటాన్ని ఖండిస్తూ మండలంలోని బి.మాచవరంలోని కమ్యూనిటీ హాల్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ అమిత్ షా అనుకోకుండానో, పొరపాటుగానో అంబేద్కర్ని అవమానంగా మాట్లాడలేదని, కావాలనే అలా మాట్లాడాడని మండిపడ్డారు. అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన రాజ్యాంగాన్ని తొలగించి దాని స్థానంలో సనాతనవాదమైన మనుధర్మ శాస్త్రాన్ని నెత్తికెత్తుకోవాలని పాలకులు భావిస్తున్నారని అందులో భాగంగానే అమిత్ షా ఇటువంటి వ్యాఖ్యలు చేశారని ఆయన అన్నారు. దేశంలో సామాజిక సమానత్వానికై అహరహారం శ్రమించిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. అనేక అవమానాలకు ఎదురొడ్డి, దేశ దేశాల్లో చదివి ఆయన అందిపుచ్చుకున్న మేధస్సును ఆసరా చేసుకుని స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయమని డాక్టర్ అంబేద్కర్‌కి అప్పగించిందని తెలిపారు. అటువంటి అవకాశాన్ని ఆసరా చేసుకుని తన ఆశయాలను, ఆలోచన విధానాన్ని దేశ అభివృద్ధికి దోహదపడేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. అటువంటి రాజ్యాంగాన్ని నాడు పార్లమెంట్లో ఆమోదానికి పెట్టిన సందర్భంలో ఆర్ఎస్ఎస్ కి చెందిన వారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మనుధర్మ శాస్త్రం గురించిన ప్రస్తావన లేదని,



సనాతన వాదం గురించి లేదని వారు వ్యతిరేకించారనీ అన్నారు. జాతి గర్వించదగ్గ అంబేద్కర్ పట్ల అమానుషంగా మాట్లాడిన అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలని, లేదా కేంద్ర ప్రభుత్వం అయినా ఆయన బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు అన్నవరపు శేషారావు, అంబేద్కర్ యూత్ నాయకులు పూరిమిట్ల వినయ్, బొమ్మతోటి బాలు, దమ్ము బన్నీ, అన్నవరపు రోహిత్, ఎ.రాము, నరేష్, శివాజీ, అభిలాష్, పూరిమిట్ల వెంకటరావు పాల్గొన్నారు.

## అపార విజ్ఞాన గని 'గ్రంథాలయం'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయం నందు సభ్యత్వ నమోదులో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయం ప్రాముఖ్యత తెలుపుటకు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య దేశాయిపేట మండల పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతిలోని పాఠ్యాంశాలతో పాటు మరింత విజ్ఞానం పొందవలసిన ఆవశ్యకత ఉందని అందుకోసం అపార విజ్ఞాన గని లాంటి గ్రంథాలయం ఆశ్రయించడం ఎంతైనా అవసరమని, ఖాళీ సమయాల్లో గ్రంథాలయంకు వెళ్లి కొత్త కొత్త అంశాలు వివిధ రకాలవిద్య, వైజ్ఞానిక, ఉద్యోగ అవకాశాల కోసం అభ్యసించడం అవసరం ఉంటుందని తెలుపుతూ, పాఠశాలలోని 20 మంది సభ్యత్వానికి వెయ్యి రూపాయలు చెల్లించి, రిస్పిట్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు గ్రంథాలయంనకు వెళ్ళిపుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయం నందు అందరికి ఉపయోగపడే ఎన్నో రకాల పుస్తకాలు ఉన్నాయని గ్రంథపాలకురాలు డి.ధనమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలు ఉపయోగించుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న పశుఆరోగ్య శిబిరాలు పశు, జీవాల పోషకులు ఉపయోగించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. సోమవారం మండలంలోని వి.బైలు, ఏ.కొత్తపల్లి గ్రామాల్లో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశుఆరోగ్య శిబిరాలు కరపత్రాలు ఆయా గ్రామాల్లో ఆవిష్కరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాడిపశుజీవాల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో ఉచితంగా పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సన్నజీవాలకు నట్టల నివారణ మందు తాగించి టీకాలు వేసినట్లు పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, పశువైద్య సిబ్బంది, వి.బైలు మాజీసర్పంచ్ సారె వెంకటసుబ్బయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.